# థాంక్స్ టు లక్ష్మీదేవి

ప్రతాప రవిశంకర్

ఇంటిముందు గుర్రపు బండీ ఆగింది. అందులో నించి ముగ్గురు ఆడవాళ్ళు దిగి ఇంట్లోకి వచ్చారు. ఆ వచ్చిన వాళ్ళు ఎవరో లక్ష్మీదేవికి తెలీదు. పూర్తిగా కొత్త మనుషులు. ఇంతకు ముందు ఎప్పుడయినా వాళ్ళను చూసిన గుర్తుకూడా లేదు.



''లక్ష్మీదేవి గారు మీరే అనుకుంటాను'' అన్నది ఆ ముగ్గురిలో అందరికంటే కొంచెం లావుగా, పొడవుగా వున్న స్త్రీ. ఆమె జరీ చీరకట్టుకుంది. వెడల్పుగా వున్న మొహం. నుదుటిమీద ఎర్రగా వెలుగుతున్న కొంచెం పెద్దదిగా వున్న కుంకుమ బొట్టు. హుందాగా వున్నది. ఆమెపేరు ఇందిరా బ్రహ్మేశ్వరి.

''అవును... నా పేరే లక్ష్మీదేవి''అన్నదామె.

లక్ష్మీదేవి వయసు అరవైయేళ్ళకు బాగా దగ్గరగా వుంటుంది. ఎరుపూ, తెలుపూ కాని పసిమి రంగులోవుంది. ఆమె కలనేతరంగు నూలు చీరకట్టుకున్నది. పొడుగూకాదు పొట్టీకాదు. పొట్టితనానికి ఎక్కువగానూ, పొడగరితనానికి కొంచెం తక్కువగానూ వుంది. వచ్చిన వాళ్ళు వాల్చివున్న నవారు మంచంమీద కూర్చున్నారు.

''నా పేరు ఇందిర బ్రహ్మేశ్వరి. ఇక్కడకు ఓ పదికిలోమీటర్ల దూరంలో పల్లెటూరినించి వచ్చాము. అంటూ వాళ్ళు ఎందుకువచ్చినదీ చెప్పి ఆ మరుసటిరోజు వాళ్ళింట్లో జరిగే పేరంటానికి వచ్చి పసుపు కుంకుమ తీసుకువెళ్ళవలసిందిగా చెప్పి లక్ష్మీదేవి మొహానికి కుంకుమబొట్టు పెట్టి మరచి పోవద్దనీ, తప్పకుండా రమ్మని ఇంకోసారి ప్రాధేయపూర్వకంగా చెప్పింది'' ఇందిరా బ్రహ్మేశ్వరి.

లక్ష్మీదేవి తలవూపింది.

ఆపైన ఐదు నిముషాలకు ఆ ముగ్గురు స్త్రీలు గుర్రంబండి ఎక్కి వెళ్ళిపోయారు.

వాళ్ళు వెళ్ళిపోయిన రెండునిముషాలకు సంపూర్ణ ఆ ఇంట్లోకి వచ్చింది. సంపూర్ణ- లక్ష్మీదేవి ఇంటిపక్కనే వున్న చిన్న ఇంట్లో వుంటుంది. ఆమె భర్త రుక్మాంగదరావు ఆ వూళ్లోనే వున్న ఓ పత్తి మిల్లులో ఉద్యోగం చేస్తున్నాడు. సంపూర్ణకు పాతిక సంవత్సరాలు దాటి వుండవు.

సంపూర్ణ రావటంతోనే గుర్రంబండీలో వచ్చిన ఆడవాళ్లు ఎవరో, ఎందుకు వచ్చారో తెలుసుకోవాలనే కుతూహలంతో లక్ష్మీదేవిని వివరాలు అడిగింది. లక్ష్మీదేవి వివరంగా చెప్పింది.

అంతావిని సంపూర్ణ ''అయితే రేపు మీరు అంతదూరం పేరంటానికి వెళుతున్నారా?!'' అని అడిగింది.

''అవునమ్మాయ్. చిటికెడు పసుపు, కుంకుమల కోసం ఆమడ దూరమయినా వెళ్ళాలి. ఇంకా దూరమైనా వెళతాను'' అన్నది లక్ష్మీదేవి స్థిరమైన సంకల్పంతో.

ఆశ్చర్యపోయింది. సంపూర్ణ. ఎందుకంటే ఇంటిదగ్గర వాళ్ళు ఎవరైనా నోములనో, వ్రతాలనో పేరంటాలనో పిలిస్తే సంపూర్ణ వెళ్ళదు. ఆమెకు ఇలాంటి వంటే ఇంట్రస్టుకాదు. నిర్లక్ష్యం చేస్తుంది. పిలవగానే అలా వెళ్ళటాన్ని ఓ చిన్నతనంగా భావిస్తుంది.

సంపూర్ణ - లక్ష్మీదేవి అలా మాట్లాడుకుంటున్న సమయంలో లక్ష్మీదేవి భర్త రంగనాథం మధ్యాహ్న భోజనానికి ఇంటికి వచ్చాడు. ఆయన ప్రభుత్వసర్వీసులో రిటైరయి ప్రస్తుతం ఆ వూళ్లోనే ప్రయివేటు ఫరమ్‌లో క్లర్కుగా పని చేస్తున్నాడు కొంచెం ఓపిక వుండి.

ఆయన రాగానే భర్తకు భోజనం వడ్డించి వస్తానని వంటగదిలోకి వెళ్ళింది లక్ష్మీదేవి.

అక్కడే కూర్చుని అంతా చూస్తూనే వుంది సంపూర్ణ. ఆమె కూర్చున్న గదికీ, వంటగదికీ అంతగా ఎత్తులేని చిన్న గోడ మాత్రమే వుంది.

బాదం ఆకుల విస్తరిలో భర్తకు భోజనం వడ్డించింది లక్ష్మీదేవి. ఆయన తింటున్నప్పుడు విసనకర్ర తీసుకుని ఆయనకు విసురుతూనే వుంది. ఆ దృశ్యాన్ని సంపూర్ణ వింతగా చూసింది. ఇంతకుముందు ఎప్పుడూ అటువంటి దృశ్యాన్ని ఆమె చూడలేదు.

అసలు రుక్మాంగదరావు మధ్యాహ్నం ఆఫీసు నించి ఇంటికి వచ్చినప్పుడు అతనికి భోజనం వడ్డించదు. అతనే అన్నీ పెట్టుకుని తిని వెళ్లిపోతాడు.

మరి ఇదేమిటి?

రంగనాథం భోజనం పూర్తి చేసిన వెంటనే పని వున్నదంటూ క్షణం కూడా ఆగకుండా ఆఫీసుకు వెళ్లిపోయాడు.

''అమ్మాయ్..నేను కూడా భోజనం చేసి వస్తాను...కూర్చో'' అన్నది లక్ష్మీదేవి.


Every Tooth is like a Diamond
Diamonds are forever.....but Teeth are not.



**" The mouth is delicate combination of skin, bone, muscles and teeth. The teeth are an amazing balance of form and functions, aesthetics and beauty. Take care of these gifts of God."**

**" PREVENTION IS BETTER THAN CURE "**

- Rinse your mouth thoroughly after every meal
- Brush your teeth at least twice a day use a soft Tooth Brush.
- Tongue cleaning and massaging the gums daily with the fingertips twice a day removes the bacteria and prevents cavities and bad breath.
- Avoid taking sticky food and limit the intake of sweets.
- Eating hard and fibrous foods provide the best exercise for the teeth and gums.
- Clean your teeth by rinsing after every meal.
- Clean your interdentally areas with floss at least once a day.
- Avoid smoking, eating gutkhas, betel nut and pan which can cause cancerous lesions.
- Consult your Dentist once in six months.

Snatching victory out of the jaws of defeat" -A phrase that perfectly describes how a Dentist "rescues" teeth that have been ruined! It's a challenging task, that Sree Sree Dental Clinic is pleased to assist you with its range of Exclusive speciality Treatments

Dr. G.V.S.M.K.APPAJI B.D.S., FRHS.

SREE SREE DENTAL CLINIC
COSMETIC DENTAL CLINIC
1-1-365/6, Near Citizen Press, Gandhinagar, Hyderabad-500 020.
Ph: 27662548, 9849018589 E-mail.gvsmkappaji@yahoo.co.in

తలవూపింది పూర్ణ.

తర్వాత అన్నది.

''పిన్నీ... ఇంట్లో మీరిద్దరే వున్నారు కదా.. బాబాయిగారు వచ్చేవరకూ మీరు ఆయన కోసం కనిపెట్టుకుని భోజనం చెయ్యకుండా వుంటారు. ఆయన వచ్చినతర్వాత ఇద్దరూ కలిసి భోజనం చెయ్యవచ్చుకదా.. ఇలా ఎందుకు?''

లక్ష్మీదేవి నవ్వింది.

తర్వాత ఇలా చెప్పింది–

''అలా చెయ్యటం సరయిన పద్ధతికాదమ్మా.. నేను కూడా ఆయనతో భోజనానికి ఉపక్రమిస్తే ఆయన సరిగా భోజనం చేస్తున్నారో, లేదో గమనించే అవకాశం అంతగా వుండదు సంపూర్ణా. ఎందుకంటే నా ధ్యాస నా భోజనం మీదనే వుంటుంది. అలా కాకుండా ఆయన పక్కనే కూర్చుని వడ్డిస్తున్నప్పుడు ఆయన కడుపునిండా తినేవరకూ వడ్డించే అవకాశం వుంటుంది. అప్పుడే నాకూ ఆయనకీ తృప్తి. ఇది ఇప్పటి ఆచారం కాదు. ఎన్నోతరాలుగా వస్తున్నది. అయితే ఈ జనరేషన్ అమ్మాయిలకు ఇవన్నీ సిల్లీగా వుంటాయి. ఏదయినా భావనలోనే ఉంటుంది. నాకు ఈ విధానం నచ్చింది. మా అమ్మా, ఆమె తల్లీ, మా అత్తగారూ ఇలాగే చేసేవారు. నేనూ ఆ సంప్రదాయాన్నే ఈనాటికీ పాటిస్తున్నాను''.

అలా మాట్లాడుతూనే లక్ష్మీదేవి భర్త భోజనం చేసిన విస్తరిముందు కూర్చుంది. అందులో ఆయన వదిలేసిన కొన్ని పదార్థాలున్నాయి. అందులోనే తనూ వడ్డించుకున్నది లక్ష్మీదేవి.

ఈసారి సంపూర్ణ మరింత ఆశ్చర్యానికి లోనయి

''పిన్నీ..అదేమిటి? బాబాయిగారు భోజనం చేసిన ఆ ఎంగిలి విస్తర్లో భోజనం చేస్తున్నారు? ఇంకో విస్తరి వేసుకోవచ్చునుగదా! మీపెరట్లో బాదం చెట్టు ఆకులతో మీరు కుట్టిన విస్తళ్ళేకదా'' అన్నది.

ఈసారి లక్ష్మీదేవి కొంచెం పెద్దగానే నవ్వి

''పొదుపు కాదమ్మాయ్ ఇది కూడా ఒక ఆచారం. ఇక ఎంగిలి తినే మాటకు అర్ధమేలేదు. ఆయనను పెళ్ళాడి ఆయనతో సంసారంచేస్తూ ఆయనతో కలిసి పిల్లలను కని ఇప్పుడు ఆయన భోజనం చేసిన విస్తరిని ఎంగిలి అనుకోవటం అంతసరయిన ఆలోచనే కాదు సంపూర్ణా'' అన్నది భర్త మిగిల్చిన పదార్థాలను కలుపుకుంటూ.

''ఏమిటోనండి నేను నమ్మలేకపోతున్నాను'' అన్నది సంపూర్ణ.

''నా నమ్మకంనాది'' అన్నది లక్ష్మీదేవి.

''నమ్మకమా!''

''అవును పెళ్ళైన ఆడదానికి భర్త దైవంతో సమానం. నువ్వు ఎంగిలి అంటున్నా ఆ దైవం వదిలేసిన పదార్థాలు నాకు దైవ ప్రసాదంతో సమానం. చెప్పాను కదా ఏదయినా భావించటంలోనే వుంటుంది. ఇలా చెయ్యడంవల్ల నాకు తృప్తి, సంతోషం కలుగుతాయి. ఇది కూడా ఒక రకమయిన స్వార్థం అనుకో''

''ఏమయినా పిన్నీ మీ లాంటి వాళ్లు చాలా అరుదుగా వుంటారు'' అన్నది సంపూర్ణ.

''అరుదుగా కాదమ్మాయ్ చాలా మంది వుండాలని కోరుకుంటున్నాను. ఇంతకీ మా అల్లుడు భోజనానికి వచ్చివెళ్ళాడా?'' అని అడిగింది లక్ష్మీదేవి. రుక్మాంగదరావు గురించి.

''ఈ రోజు ఆయనకు ఇంటి భోజనం లేదు పిన్నీ ఆయన ఇంటికి రాడు. నేనే రావద్దని చెప్పాను'' అన్నది సంపూర్ణ.

''ఎందుకు? ఏమయ్యింది??''

''రాత్రి మా ఇద్దరికీ చిన్న గొడవ జరిగింది. మా మధ్య మాటలు లేవు''

''గొడవ జరిగిందా! అతను మంచివాడే కదా'' అన్నది లక్ష్మీదేవి.

''చూపులకు మగవాళ్ళంతా మంచివాళ్ళే కానీ వాళ్ళు వేసే పనులు ఎవరికి తెలియవు''

''ఇంతకీ మా అల్లుడు ఏంపని చేశాడు?'' కుతూహలంగా అడిగింది.

''నెలరోజులనించీ ఓ చీర కొనమంటే కొనకుండా రాత్రి జీతం జేబులో మూడొందలు తక్కువగా ఇచ్చాడు. అదేమని అడిగితే వరదబాధితుల సహాయార్థం మూడొందలు ఇచ్చానని గొప్పగా చెప్పాడు. నా చీరకంటే ఆ వరద బాధితులు ఎక్కువయినారని గొడవ చేశాను. పొద్దున ఆఫీసుకు వెళుతున్నప్పుడు మధ్యాహ్నం భోజనానికి ఇంటికి రావద్దని చెప్పాను. తప్పంటారా పిన్నిగారూ?'' అని అడిగింది సంపూర్ణ.

''కేవలం తప్పుకాదమ్మాయ్. గొప్ప అపరాధం. నీకు కొనే చీరకంటే అవసరంలో వున్న వాళ్ళకు సహాయపడాలనే ఆలోచనలతో అతగాడు అలాచేసి వుంటాడు. దానిక్కూడా మంచి మనసు కావాలి. నాకు తెలుసు మా అల్లుడు నిన్ను ప్రేమగానే చూసుకుంటున్నాడు. ఎటువంటి లోటూ నీ జీవితంలో లేదు. అతనికి వ్యసనాలు లేవు. చెడు అలవాట్లు లేవు. మానవతా దృక్పథంతో అతను ఖర్చుచేసిన మూడొందలకు నువ్వు అతడితో గొడవపడటం చాలా అవివేకమైన పని. సంపాదించే మగాడికి ఆ మాత్రం స్వతంత్రం వుంటుంది. ఉండాలి కూడా ఈ విషయంలో తప్పునీది. మా అల్లుడినే సమర్థిస్తున్నాను. నిజానికి ఈ రోజుల్లో అటువంటి వాడు భర్తగా దొరకటం నీ అదృష్టం. ఈ రోజు జీతం తీసుకువచ్చి భార్య దోసిట్లో పెట్టే మగవాళ్ళు ఎంతమంది వున్నారు?''

''ఒక విషయం తెలుసుకో సంపూర్ణా. మనం చేసే తప్పులూ, పొరపాట్లూ మనం చేస్తున్నప్పుడు మనకు తెలీదు. కానీ వాటిని మనం తెలుసుకునే సమయానికి అవి సరిదిద్దుకోటానికి కూడా అవకాశం రానంతగా తయారయి కూర్చుంటాయి. విలువయిన క్షణం విలువ మనకు ఆ క్షణంలో తెలీదు. ఎప్పటికో తెలుస్తుంది. అప్పటికి ఆ క్షణం జారిపోతుంది. మనం బాధపడటం తప్ప యేం చెయ్యలేము.

భార్యాభర్తల మధ్య అవగాహన వుండాలి. ఒకరికొకరు జీవితాంతం తోడుగా కలిసి జీవించవలసిన మనుషుల మధ్య తారతమ్యాలు ఎందుకు? అభిప్రాయభేదాలు ఎందుకు? మనకు రక్షణగా బాసటగా జీవితాంతం నిలిచే భర్త పట్ల కృతజ్ఞత చూపటం తప్పుకాదు సంపూర్ణా. కొంచెం న్యాయంగా ఆలోచించు.

భర్తకు అనుకూలంగా వ్యవహరించటంలో ఎంతో ఆనందం వుంది. ఆయనా సంతోషపడే అవకాశం వుంటుంది. సంసారంలో భార్యా, భర్త ఇద్దరుగా కనపడతారుగానీ నిజానికి ఆ ఇద్దరూ ఒక్కటే. ఇద్దరూ ఒక్కటయ్యే సంతానాన్ని కంటారు.

ఈ విషయంలో ఒకటయిన మిగిలిన విషయాల్లో విభేదించటం ఎందుకు? ఆడదానికి అణకువ గొప్ప అలంకారం. నువ్వు ఇప్పటికయినా నిదానంగా ఆలోచించు. నీ భర్త అవసరాలను గమనించు. నిన్ను భార్యగా పొందినందుకు అతగాడు గర్వపడేలా చెయ్యి. మనం నీళ్ళగ్లాసులో పడిన ఒక



ఈగను వేలితో బయటకు తీసి గొప్ప ఘనకార్యం చేసినట్టు ఫీలవుతాం. అలాంటిది మన మంచి ప్రవర్తనతో భర్తకు అనుకూలంగా నడిచి సంతోష పెట్టినప్పుడు మన ఫీలింగ్ ఇంకా ఎంతో ఘనంగా వుంటుందో ఆలోచించు'' అన్నది లక్ష్మీదేవి.

లక్ష్మీదేవి మాటలతో సంపూర్ణ ఆలోచనలో పడింది. ఎన్నో సంవత్సరాలు సంసార జీవితాన్ని గడిపిన తనలాంటి ఓ స్త్రీ భార్యాభర్తల అన్యోన్యత గురించి భార్యగా ఒక ఆడది ఎలా నడుచుకోవాలి అనేవిషయం మీద అలా మాట్లాడటం సంపూర్ణకు గొప్ప ఆశ్చర్యాన్ని కలిగించింది. ఇటువంటి విషయాల గురించి సంపూర్ణకు కొంచెం కూడా తెలీదు. ఇంతకు ముందు ఎప్పుడూ తను చూడలేదు. ఎవ్వరూ చెప్పలేదు.

లక్ష్మీదేవి తన మాటలను కొనసాగించింది.

''అమ్మా సంపూర్ణా నువ్వు ఒక చిన్న విషయం గురించి ఆలోచించు. డిగ్రీవరకు చదువుకున్నదానివి. సంసారంలో భార్యా, భర్త ఇద్దరు వేర్వేరు వ్యక్తులు కాదని చెప్పాను. అది నిజం. ఇద్దరూ ఒక్కటే. ఒకరిలో ఒకరు. ఒకరికొకరు. నీ భర్త నీలో సగం. నువ్వు నీ భర్తలో సగం ఇలాంటి భావాన్ని నువ్వా నీలో యేర్పరచుకున్న తర్వాత నువ్వు అతగాడిని నీ మాటలతో గానీ, ప్రవర్తనతోగానీ బాధించలేవు. మన శరీరంలో వున్న ఏ భాగానికయినా మనంతట మనం నొప్పి కలిగిస్తామా? నీ భర్త నీ మనిషనీ, నీలో భాగమనే ఆలోచనను ముందుగా నువ్వా నీ మనసులోకి ఇంజెక్టు చెయ్యి. ఆ తర్వాత అతన్ని కూడా నీలాగే చూసుకుంటావు. అతన్ని అర్థం చేసుకోగలవు''.

''పిన్నిగారూ..నాకో సందేహం వుంది. తీరుస్తారా?'' అని అడిగింది సంపూర్ణ.

''అడుగు తీరుస్తాను నాకు తెలిసినంత వరకు''

''మీరు ఏం చదువుకున్నారు?''

జవాబుగా లక్ష్మీదేవి నవ్వింది. తర్వాత ఇలా చెప్పింది.

''పెళ్ళి అవకముందు భారతం, రామాయణం, భాగవతం, భగవద్గీత చదివినా, పెళ్ళయిన తర్వాత నేటి చదువును మీ బాబాయిగారి దగ్గర చదువుకున్నాను''

''థాంక్స్ పిన్నిగారూ.. ఇప్పుడు నాలో వున్న లోపం యేమిటో స్పష్టంగా తెలుస్తోంది. ఆయన మీద పెత్తనం చెలాయించే ఆలోచన యేదో నాలో వున్నట్టుంది. ఆయన కంటే నేనే అధికురాలిని అనే ఉద్దేశంతోనే ఆయనతో గొడవపడ్డాను. చుట్టం చూపుగా మీ ఇంటికి వచ్చినప్పుడు మా అక్కయ్యో, మా వదినో నాకు ఇచ్చిన వంద రూపాయలను నా డబ్బు అనే భావంతో నా ఇష్టం వచ్చినట్టు ఖర్చుపెట్టేనాకు, ఉద్యోగం చేసి తను సంపాదించే జీతాన్ని తనకు తోచిన రీతిలో ఖర్చు పెట్టుకునే స్వేచ్ఛ ఆయనకీ వుంటుందనే ఆలోచన నాకు ఇప్పుడు కలుగుతోంది. ఇప్పుడే ఇంటికి వెళ్ళి ఆయనకు ఫోన్ చేసి సారీ చెబుతాను. వెళ్ళొస్తాను పిన్నిగారూ'' అని లక్ష్మీదేవికి థాంక్స్ చెప్పి బయటకు వెళ్ళింది సంపూర్ణ.

ఆ రోజురాత్రి తొమ్మిది గంటలు కావస్తున్నప్పుడు పెరట్లో పూసిన జాజిపువ్వులను ఇవ్వటానికి సంపూర్ణ ఇంటికి వెళ్ళింది లక్ష్మీదేవి.

ఆమె వెళ్ళేసరికి సంపూర్ణ భర్త రుక్మాంగదరావు విస్తరి ముందు కూర్చుని భోజనం చేస్తున్నాడు. భర్త ఎదురుగా కూర్చుని వడ్డిస్తోంది సంపూర్ణ. లక్ష్మీదేవిని చూసి ''కూర్చోండి పిన్నిగారూ వస్తున్నాను'' అన్నది.

అక్కడే వున్న కుర్చీలో కూర్చుంది లక్ష్మీదేవి.

కొంచెంసేపటికి రుక్మాంగదరావు భోజనం ముగించి చెయ్యి కడుక్కోవటానికి దొడ్లోకి వెళ్ళాడు.

అప్పుడు సంపూర్ణ - రుక్మాంగదరావు భోజనం చేసిన విస్తరి ముందు కూర్చుని వడ్డించుకోవటం మొదలు పెట్టింది.

చెయ్యి కడుక్కుని సందులోనించి లక్ష్మీదేవి కూర్చున్న గదిలోకి వచ్చిన రుక్మాంగదరావు ఆ దృశ్యాన్ని చూసి ''కృతజ్ఞతలు అత్తయ్యగారు. సంపూర్ణ అంతా చెప్పింది'' అన్నాడు. స్టీలు డబ్బాలో వున్న వక్కపొడి చేతిలోకి వంచుకుంటూ.

★




| Particular | Denomination | | | | |
|---|---|---|---|---|---|
| Card Value* | Rs.100 | Rs.300 | Rs.500 | Rs.1000 | Rs.2000 |
| Talk Time | Rs.100 | Rs.300 | Rs.500 | Rs.1000 | Rs.2000 |
| Validity | 1 month | 3 months | 3 months | 3 months | 3 months |
| Pulse in seconds | 60 | 60 | 60 | 60 | 60 |
| LOCAL/STD CALLS (in Rs.) | | | | | |
| BSNL to BSNL | 1.00 | 1.00 | 1.00 | 1.00 | 1.00 |
| BSNL to Others including MTNL | 2.00 | 2.00 | 1.50 | 1.50 | 1.00 |
| ISD CALLS (in Rs.) | | | | | |
| US, Canada | 4.00 | 4.00 | 2.75 | 3.25 | 1.75 |
| UK, South East Asia, France, Russia | 4.00 | 4.00 | 3.75 | 3.25 | 3.25 |
| Europe (except UK, France, Russia), Sri Lanka | 6.00 | 6.00 | 5.75 | 5.50 | 5.50 |
| Gulf | 7.50 | 7.00 | 7.00 | 6.75 | 6.75 |
| Rest of World | 9.00 | 9.00 | 8.50 | 8.00 | 8.00 |